గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఆర్.సుభాష్ రెడ్డి

మరియు

గౌరవనీయ న్యాయమూర్తి డాక్టర్ బి. శివ శంకరరావు

ఎఫ్.సి.ఏ.నెం.11/2015 మరియు ఎఫ్.సి.ఎ. ఏం.పి.నెం.52/2015

-

తీర్పు: – (తీర్పు రాసి వెలువరించిన వారు గౌరవనీయ న్యాయమూర్తి ఆర్.సుభాష్ రెడ్డి)

ఓ.పి.నెంబరు.944/2013లో, 2014 నవంబరు 9న అదనపు కుటుంబ న్యాయస్థానం, హైదరాబాద్ వెలువరించిన తీర్పును సవాలు చేస్తూ పిటిషనర్–భార్య ఎఫ్.సి.ఏ.నెం. 11/2015 దాఖలు చేశారు..2012, నవంబరు 24న తనకు ప్రతివాదికి జరిగిన వివాహం వంచనతో కూడుకున్నదని ఇంకా బలవంతంగా జరిగిందని అందువల్ల అది చెల్లదని దాన్ని రద్దు పరచాల్సిందని హిందూ వివాహ చట్టం, 1955లోని సెక్షన్ 12(1) (సి) కింద పిటిషనరు–భార్య దాఖలు చేసిన సదరు పిటిషన్ కుటుంబ న్యాయస్థానం కొట్టివేసిందిదీన్ని సవాలు చేస్తూ, ఆపిలెంట్–పిటిషనర్ ఎఫ్.సి.ఏ.నెం.11/2015 ను దాఖలు చేశారు.

2) అప్పీల్ పెండింగులో ఉండగా, విడాకుల మంజూరు విషయంలో ప్రత్యామ్నాయ పరిహారం కోసం సవరణ చేయాల్సిందిగా కోర్టును అభ్యర్థిస్తూ ఆర్డర్ VI రూల్ 17 అందులోని భాగమైన సెక్షన్ 151 సిపిసి కింద ఎఫ్.సి.ఏ.యం.పి నెంబరు.53/2015 దాఖలైనది. సదరు పిటిషన్ ను ఈకోర్టు అనుమతించింది.

3) ఇదే కాక ఇరుపక్షాల మధ్య జరిగిన ఒప్పంద పత్రంలోని నిబంధనల ప్రకారం ఎఫ్.సి.ఏను పరిష్కరించాల్సిందిగా అభ్యర్థిస్తూ ఎఫ్.సి.ఏ. నెం. 52/2015 ఆర్డర్ XIII రూల్ 3 అందులోని భాగమైన సెక్షన్ 151 సిపిసి కింద దాఖలు చేయబడింది.

ఒప్పంద పత్రం పిటిషనుకు జత చేయడమైనది పెద్దల సమక్షంలో తాము వివాదం పరిష్కరించుకున్నా మని మరియు ఒప్పంద పత్రంలోని నిబంధనల ప్రకారం తమ వివాహం రద్దు చేస్తూ విడాకులు మంజూరు చేయాల్సిందని అందులో పేర్కొన్నారు.

4) వాదనలు వినిపించే నిమిత్తం న్యాయవాదుల ద్వారా గుర్తించబడిన ఇరు పక్షాలు హాజరయ్యారు. తమ వివాహం రద్దు చేసుకోవాలని నిర్ణయించు కున్నామని, అందుకు విడాకులు మంజూరు చేయాల్సిందిగా వారు కోర్టుకు నివేదించారు.

5) పైన పేర్కొనబడిన కారణాల దృష్ట్యా, ఇరువర్గాలు ఒక ఒప్పందానికి వచ్చిన కారణంగా మరియు ఒప్పంద పత్రంలోని నిబంధనలను పరిగణలోకి తీసుకొని ఈ అప్పీలు పరిష్కరించడం సముచితమని భావించడమైనది.

6) తదనుసారం, ఎఫ్.సి.ఏ యం.పి.నెం.52/2015 అనుమతించడమైనది.పర్యవసానంగా, ఎఫ్.సి.ఏ నెం.11/2015 కూడా అనుమతిస్తూ, వాది ప్రతివాదుల వివాహం రద్దు పర్చడమైనది.ఒప్పంద పత్రంలోని నిబంధనల ప్రకారం మరియు దాన్ని డిక్రీలో అంతర్భాగంగా చేస్తూ విడాకుల డిక్రీ మంజూరు చేయడమైనది.ఫలితంగా, అప్పీలులో దాఖలు కాబడిన ఏమైనా పిటిషనులు మిగిలి ఉంటే వాటిని ముగించడమైనది.ఖర్చులకు సంబంధించి ఎలాంటి ఉత్తర్వు లేదు.

న్యాయమూర్తి ఆర్. సుభాష్ రెడ్డి

న్యాయమూర్తి డాక్టర్ బి. శివ శంకర రావు

10 ఫిబ్రవరి, 2014 _ _ _ _